ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 05 నవంబరు, 2026 | పేజీలు : 08

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



మోడల్ గ్రామంగా అక్కంపేట

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/ఆత్మకూరు : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స్వగ్రామం అక్కంపేట ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మ కూర్ మండలం అక్కంపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృ తంగా పర్యటించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స్వగ్రామ అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రూ. 10 కోట్లు మంజూరు చేసిన నేప థ్యంలో ప్రతిపాదిత అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్ సాంబయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ, యాదవ కాలనీ, తదితర కాలనీలలో పర్యటించారు. గ్రామంలో ప్రతిపాదిత సిసి రోడ్లు, డ్రైనేజీలను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించగా గ్రామ సర్పంచ్ సాంబయ్య, తదితరులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామంలోని కోదండ రామాలయం, రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల యంలో వీబీజీ రాంజీ ద్వారా నిర్మిస్తున్న కమ్యూనిటీ శాని టేషన్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ సార్ గ్రామాన్ని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా వివిధ శాఖల ద్వారా అభివృద్ధి పనులను చేపట్ట నున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే ప్రతిపాదిత అభి వృద్ధి పనులకు సంబంధించిన డీపీఆర్ లను త్వరగా అంద జేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదే శించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా నిర్వ హించాలన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్త కుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరా లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వదో తరగతి విద్యార్థు లతో మాట్లాడి వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆరా తీశారు. పాఠశాలలో మాక్ టెస్టులు నిర్వహిస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పిఎంశ్రీ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి ఎంతమంది విద్యార్థులు వస్తున్నా రని ఆరా తీశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజ నాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. తాగునీటి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. పాఠశాల దశ నుండే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచిం చారు. విద్యార్థి దశ నుండే జీవితంలో సాధించాలనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా కెరీర్‌ను ఎంచు కోవాలని తెలిపారు. పాఠశాల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి, మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల విజ యాల గ్రాఫ్ పెరగడంతో పాటు అక్కంపేట గ్రామానికి ఉన్న చరిత్రను విద్యార్థులు నిలబెట్టాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి అన్ని రకాల కూరగాయలను పండించాలని సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీని వాస్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, పంచాయతీ రాజ్ ఏఈ బాబురావు, ఆర్టబ్ల్యూఎస్ ఏఈ రంజిత్ కుమార్, ఏఈఈ సుదర్శన్, ఏపీవో రాజిరెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

అక్రమ మామిడి కలప
రవాణా వ్యవహారం

మరో ఇద్దరు అటవీ అధికారులపై వేటు



ప్రజాపక్షం/గూడూరు: మమబూబాబాద్ జిల్లా గూడూరు మండల అటవీ ప్రాంతంలో మామిడి చెట్ల నరికివేత కలప రవాణా వ్యవ హారం అటవీ శాఖలో కలకలం రేపుతోంది. ఈఘటనకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు బీట్ ఆఫీసర్లు సస్పెన్షన్‌కు గురికాగా తాజాగా మరో ఇద్దరు ఉన్నత స్థాయి అటవీ అధికారు లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం చర్చ నీయాంశంగా మారింది. గూడూరు మండలం లోని బ్రహ్మణపల్లి దామరవంచ గ్రామాల ఏజెన్సీ ప్రాంతాల్లో గత ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 30 వరకు మామిడి చెట్లను నరికివే సినట్లు అటవీశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విచార ణలో గుర్తించింది.నకిలీ నిరభ్యంతర పత్రాలు అనుమతి పత్రాల ఆధారంగా చెట్లను నరికివే యడంతో పాటు కలపను ఇతర ప్రాంతాలకు తరలించినట్లు విచారణలో వెల్లడైంది. ఈవ్యవ హారంలో అటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణ నివేదికలో పేర్కొన్నాట్లు సమా చారం. దీంతో గూడూరు డిప్యూటి రేంజ్ అధి కారి ఎంఆర్ పిచ్చేశ్వరావు మాచర్ల ఫారెస్ట్ సెక్షన్ ఆఫిసర్ బి శ్రీను సస్పెండ్ చేస్తూ భద్రాది సర్కిల్ అటవీ సంరక్షణాకారి డాక్టర్ డి భీమానాయక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇదే వ్యవహారానికి సంబం ధించి గతంలో దామరవంచ గూడూరు బీట్ లకు చెందిన బీట్ ఆఫీసర్లు శ్రీధర్ పూల్‌సింగ్ లపై కూడా సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. తాజాగా మరో ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవడంతో గూడూరు అటవీశాఖలో వరుస సస్పెన్షన్ చోటుచేసుకున్నట్లయింది.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ
వేగవంతం చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/భూపాలపల్లి : చిన్ని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భూసే కరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డుల జారీ, భూముల మ్యుటేషన్లు, ప్రతిపాదనలు, టైటిల్ వివాదాలు, ప్రభుత్వ భూములు తదితర అంశాలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల వారీగా భూసేకరణ స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా పరి ష్కరించాల్సిన అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి వివరాలు, అవార్డు స్థితి, మ్యుటే షన్, భూమి యాజమాన్య హక్కులు, భూసేకరణ ప్రతిపాదనలపై స్పష్టత ఉండాలని అధికారులకు సూచించారు. పెండింగ్ భూములకు సంబంధించి స్పష్టమైన నివేదిక రూపొందించి తదుపరి చర్యలు చేపట్టా లన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వ యంతో పనిచేసి భూముల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ నుంచి రావాల్సిన మ్యుటేషన్ ప్రతిపాదనలను వెంటనే పంపించాలని తెలిపారు. భూసేకరణలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రాజెక్టు పనుల పురోగతికి అవసరమైన భూముల సేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, సర్వే, ఇరిగే షన్ శాఖల అధికారులతో పాటు కాటారం డివిజన్ మండలాల తహసీ ల్దారులు తదితరులు పాల్గొన్నారు.



ఉప సర్పంచ్ షన్నాకు ఎర్రబెల్లి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్ల గ్రామ ఉప సర్పంచ్ మహ్మద్ షన్నా జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు షన్నాకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ మరెన్నో విజయాలు సాధించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు, యువజన, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బండ్లగూడెం రైతు వేదికలో పంటల వైవిధ్యీకరణ



ప్రజాపక్షం/లింగాలఘణపురం: రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడంతో పాటు వారి నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో బండ్లగూడెం రైతు వేదికలో ఏటిఎంఏ ఆధ్వర్యంలో ఆర్‌పిఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా।। సౌమ్య పంటల వైవిధ్యీకరణ ఖేత్ బచావో అభియాన్ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు వరి వంటి ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, భూసార పరిరక్షణతో పాటు లాభదాయకమైన పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నజీరుద్దీన్, హెచ్ఓ సందీప్, ఏఈఓ లు స్పందన, ప్రత్యూష, వినయ్, యూనివర్సిటీ ప్రతినిధి యాదగిరి మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

ఐఎంఏ అధ్యక్షుడిగా సనత్‌కుమార్ గంగపుత్ర ఎన్నిక

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ అధ్యక్షుడిగా డాక్టర్ తుంగతుర్తి సనత్ కుమార్ గంగపుత్ర ఎన్నికైన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ ఐఎంఏ వరంగల్ అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ తుంగతుర్తి సనత్ కుమార్ గంగపుత్రకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని ఆర్థిక ఇబ్బందులతో వైద్య విద్యను అభ్యసించలేక పోతున్న నిరుపేద గంగపుత్ర విద్యార్థులకు విద్యా వికాసం, ఉన్నత విద్య, వైద్య విద్యాభ్యున్నతికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.సామాజిక సేవా దృక్పథంతో వైద్య రంగంలో సేవలందిస్తూ గంగపుత్ర సమాజ అభ్యున్నతికి కూడా డాక్టర్ సనత్ కుమార్ తన వంతు సహకారం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తుంగతుర్తి సనత్ కుమార్ గంగపుత్రను మరోసారి అభినందిస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

2కెజిల ఎండుగంజాయి స్వాధీనం



ప్రజాపక్షం/మరిపెడ: గంజాయి వంటి మత్తుపదార్థాల అక్రమరవాణా,అమ్మకాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని మరిపెడ సిఐ ఎల్ పవన్ కుమార్ హెచ్చారించారు.బుధవారం విలేకరులకు అయన తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్ తన సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్స్ శ్రీనివాస్,రాజు లు,కానిస్టేబుల్స్ రవిందర్,రమేష్,వెంకన్న లతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో తోర్రుర్ రోడ్ వైపు మరిపెడ శివారులో గల డబుల్ బెడ్రుమ్స్ వద్ద అనుమానస్పదంగా కనిపించి పోలీసులను చూడగానే పారిపోవాటానికి ప్రయత్నించిన ముగ్గురు యువకులు మరిపెడకు చెందిన పవార్ విజయ్,భూపలపల్లి జిల్లా దామరాచపల్లి కి చెందిన కంది అభిరామ్,సూర్యపేటకు చెందిన బానోతు మణిదిపక్ లను పట్టుకోని ప్రశ్నించగా వారి వద్ద ఉన్న బ్యాగులో గంజాయి ఉన్నదని తెలపటంతో తనిఖి చేయగా 2 కేజీల ఎండు గంజాయి,3 సెల్ పోన్లు,చిన్న డిజిటల్ వెయింగ్ మిషన్ లభించడంతో స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు.ఈ గంజాయిని వీరు చిన్న చిన్న ప్యాకిట్లుగా మార్చి మరిపెడ,మహాబాద్,సూర్యపేట,ఖమ్మం ఏరియాలలో అమ్మటం కోసం మరిపెడ కు వచ్చారని తెలిపారు.గంజాయి వంటి మహమ్మరిని నిర్ములించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని,గంజాయి వంటి మత్తు పదార్థల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచటమే కాకుండా 5 వేల నగదు బహుమతి అందజేయడం జరుగుతందని తెలిపారు.

ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెఆర్



ప్రజాపక్షం/వరంగల్‌టౌన్: ఐనవోలు మండ లం వున్నెలు క్రాస్ వద్ద ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ హాజరై రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న యువతకు ప్రోత్సాహం అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, వినియోగదారుల ఆదరాభిమానాలతో వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకుడు, ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్‌కు ఎమ్మెల్యే , ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఐనవోలు మండల అధ్యక్షులు నకర కంటి మోహన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు,చైర్మన్లు,మండల అధ్యక్షులు,సర్పంచులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు, సర్పంచులతో అదనపు కలెక్టర్ రవి సమావేశం



ప్రజాపక్షం/ఎల్కతుర్తి: హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశాల మేరకు ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో దండేపల్లి, గుంటూరు పల్లి గ్రామాల రైతులు, సర్పంచులతో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సమావేశమయ్యారు.దండేపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో స్టాక్ నిల్వల నిర్వహణ కోసం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీపీసీఎల్ కంపెనీ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, అలాగే రైతుల అభిప్రాయాలు, సమస్యలు, సందేహాలను రైతులు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, నాయబ్ తహసిల్దార్ రమేష్, దండేపల్లి, గుంటూరుపల్లి గ్రామాల సర్పంచులు , ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి



ప్రజాపక్షం/ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడు గ్రామానికి చెందిన ఆవుల పవన్ సాయి ఫోటోకు బుధవారం పూలదండలు వేసి, గూడెపాడు గ్రామానికి చెందిన పోరెడ్డి లక్ష్మి రెడ్డి మృతి చెందగా మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం మృతుల మృతికి గల కారణాలను మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమలాపురం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బోరిగం స్వామి, జిల్లా కార్యదర్శి చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొనుగోటి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, సర్పంచులు గంగుల మహేందర్, పరికి రమేష్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కళ్ల ముందే ..ధర మాత్రం వ్యాపారుల చేతుల్లోనే!

ప్రజాపక్షం/గూడూరు: రైతు చెమట చిందించి పండించిన పంటకు ధర నిర్ణయించే పరిస్థితి రైతు చేతుల్లో లేకుండా పోతుంది. నెలల తరబడి శ్రమించి సన్నధాన్యం సాగు చేసిన అన్నదాతకు పంట చేతికొచ్చిన వేళ కొత్త కష్టాలు ఎదురవుతున్నాయి. మార్కెట్లో సన్నధాన్యానికి మంచి గిరాకీ ఉన్నప్పటికీ ఆ మేరకు రైతుకు ఆదాయం రావడం లేదు ఒకవైపు కోతలు ముమ్మరంగా సాగుతుండగా మరోవైపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. ప్రభుత్వ కొనుగోళ్లపై నమ్మకంతో ఎదురుచూస్తున్న అన్నదాతలకు నిరీక్షణే మిగులుతోంది. చేసేదిలేక ప్రైవేటు వ్యాపారులు చెప్పిన ధరకు పంటను విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటే వ్యాపారులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని పోటి వాతావరణం ఏర్పాడి రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి: గుండెబోయిన మల్లేష్ యాదవ్: ఈఏడాది సరైన వర్షపాతం లేకపోవడంతో కొద్దిమంది రై తులు మాత్రమే సన్న ధాన్యం సాగు చేశారని బీజేపీ మాజీ మండల అ ధ్యక్షులు రైతు మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో కూడా కష్టపడి పంట పండించి రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏ ర్పాటు చేయకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నా రు.



రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/వేలేరు: వేలేరు మండలకేంద్రంలోని రేషన్ షాపులను గ్రామసర్పంచ్ బిల్లా యాదగిరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 2,250 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని వీరికి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది బియ్యం పంపిణీ సమయంలో తూకంలో తేడా రాకుండా చూడాలని తరుగు పేరుతో కోత విధించకుండా కొలతల్లో తేడాలు లేకుండా ప్రతి కార్డుదారునికి సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి విజయ, వార్డు సభ్యులు లక్ష్మీ నారాయణ, సునీల్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు

ప్రజాపక్షం/పాలకుర్తి: ఎవరైనా చెడు వ్యసనాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని పాలకుర్తి ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. మండలంలోని వల్మిడికి చెందిన సోహైల్ పాలకుర్తికి చెందిన కౌశిక్ యువకులకు గంజాయి టెస్ట్ చేయడం వల్ల పాజిటివ్ రావడంతో బుధవారం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచడంతో 15 రోజులు జనగామ డి అడిక్షన్ సెంటర్‌కి పంపడం జరిగిందన్నారు. ఎవరైనా చెడు వ్యసనాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని, ఇప్పటి నుంచైనా గంజాయి అలవాటు ఉంటే వారు మానుకోవాలన్నారు.

రహదారికి ఇరువైపులా ముళ్లపొదల తొలగింపు

ప్రజాపక్షం/వేలేరు: గ్రామ ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా బండ తండ గ్రామంలో రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ మాలోతు అరుణ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ రహదారుల వెంట ఉన్న ముళ్లపొదలను తొలగించి రాకపోకలకు మార్గాన్ని సులభతరం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోతు రాజేశ్వరి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు రాజేష్, వార్డు సభ్యుడు మాలోతు రాజు, మాలోతు మంగ, బానోతు రాజు, బిక్క నాయక్, పాప నాయక్ పాల్గొన్నారు.

గవర్నర్ కోటాలో అవకాశం కల్పించాలి

బిసి సంఘాల డిమాండ్



ప్రజాపక్షం/పరకాల: రాష్ట్ర ప్రభుత్వం కొద్ది నెలల్లో నియమించనున్న గవర్నర్ కోట ఎమ్మెల్సీలలో ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ కు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పరకాల పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. విద్యావేత్త సామాజిక సేవకుడు అయినటువంటి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ కు ఎమ్మెల్సీగా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని వారు కోరారు. పద్మశాలి కులంలో పుట్టిన ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకనం చేసిన దార్శనికుడని అలాంటి ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే పేద ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉందని వారు గుర్తు చేశారు. ఇటీవల ముఖ్య మంత్రి సిరిసిల్లలో పద్మశాలీలకు మేధావులకు అవ కాశం కల్పిస్తానని చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేసి గడ్డం భాస్కర్ కు అవకాశం ఇవ్వాలని ముఖ్య మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాలకు చెందిన నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని పర కాల నియోజకవర్గ పరిధిలో గల గ్రామంలో జన్మిం చిన ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మొదటి నుండి ఎన్నో రకాలైన సేవలో పాల్గొన్నారనీ బీసీ సంఘం నాయ కులు గుర్తు చేశారు.

గ్రాడ్యుయేట్ల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

ప్రజాపక్షం/శాయంపేట : గ్రాడ్యుయేట్ ల భవి ష్యత్తు కోసం పట్ట భద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు వరం గల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్ద తుగా మండలంలోని మందారిపేట లో బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సంబంధించిన వివ రాలను తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను వివరిం చారు. అలాగే పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాం క్షలను చట్టసభల్లో సర్వోత్తం రెడ్డి ప్రస్తావిస్తారని అన్నారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు మారపెల్లి రవీందర్, చిందం రవి, నిమ్మల రమేష్, కుక్కల తిరుపతి, రావుల శ్రీనివాస్, కొమ్ముల భాస్కర్, పైడి, తక్కల్ల సాంబయ్య, కొమ్ముల విష్ణు, బడుగు అశోక్, పాల్గొన్నారు.

టిఆర్ఎస్ నాయకుల నివాళి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మ ణ్‌గౌడ్ మృతికి టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. టీఆర్ఎస్ అధి నేత కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉద్యమ సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మ ణ్ కుటుంబానికి అండగా నిలిచి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మహిళా విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అలేఖ్య రెడ్డి, నాయ కులు మల్లారెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొ న్నారు.

సీనియర్ సిటిజన్స్ సమాజ సేవలో ముందుండాలి

ప్రజాపక్షం/భూపాలపల్లి: రిటైయర్మెంట్ తర్వాత సమాజ సేవలో పాల్గొనాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ కార్యదర్శి తేరాల యుగం ధర్ అన్నారు. భూపాలపల్లి ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో సీనియర్ సిటిజన్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుగంధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకి వృద్ధులు కుటుంబంలో అనేక సమస్యలను సామాజిక వివక్షతను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇలాంటివాటిని ఎదుర్కోవాలంటే వయోవృ ద్ధులు సంఘాతంగా ఉండాలని అన్ని ప్రాంతాలలో అవ గాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. వయోవృద్ధులకోసం ప్రభుత్వం చేసిన 2007 తల్లిదం డ్రులు, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం లోని అంశా లను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వృద్ధాప్యం శాపం కాదు వరం అని అంటూ వివిధ శాఖల నుండి రిటైర్ అయిన వారు సమసజంలోని రూగ్మతాలకు వ్యతిరేకంగా కృషి చేయాలని, వయో వృద్ధులకే కాకుండా, మహిళలు, యువత, విద్యార్థులకు



అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. సంజీవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హనుమకొండ కె. దామోదర్, తాడూరి లక్ష్మీనారాయణ స్థానికులు భూమయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: ఈ సందర్భంగా సీనియర్ సిటి జన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా బండెల భూమయ్య,, కో కన్వీనర్లుగా సంజీవరావు, బొట్ల స్వామి, గుండేటి సమ్మయ్య, మారెపెల్లి రామస్వామి మారెపెల్లి మహేందర్, రామసహాయం ఉపేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు.

డేంజర్ జోన్ పరిధిలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం చర్యలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : తాడిచర్ల డేంజర్ జోన్ పరి ధిలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధ నల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జెన్‌కో, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికా రులు నిర్వహించిన సర్వే ప్రకారం 2022 సంవత్సరా నికి ముందు గ్రామంలో నిర్మించిన ఇళ్లలో గ్రామ పంచాయతీ లేదా పంచాయతీ కార్యదర్శి అనుమతులు పొందిన ఇళ్లను మాత్రమే అర్హత ప్రాతిపదికన పి.ఎన్.లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. గతంలో జెన్‌కో అధికారులు నిర్వహించిన సర్వేలో అనుమతులు లేని కొన్ని ఇళ్లకు ఒకే వ్యక్తి పేరుపై ఒకటి కంటే ఎక్కువ ఇంటి నంబర్లు కేటాయిం చినట్లు గుర్తించిన నేపథ్యంలో, అనలైన లబ్ధిదారులను గుర్తించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచిం



చారు. ఇప్పటివరకు అందిన ఒరిజినల్ పిటిషన్లను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఆమోదించబడిన పిటిషన్లు, ఖచ్చితమైన ఇంటి నంబర్ల ఆధారంగా ఆర్ఎన్ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. భూసేకరణ, పునరావాస ప్రక్రియలో ఎలాంటి పొరపా ట్లకు, అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్యాకేజీలు, నష్టపరిహారం నిబం ధనల ప్రకారం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలె క్టర్ అశోక్ కుమార్, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత సహాయం పొందండి

**ప్రజాపక్షం/టేకుమట్లఃఃః

ఆవునూరి రాజు కుటుంబాన్ని పరామర్శించిన రావు పద్మ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రియలెస్టేట్ వ్యాపారి ఆవునూరి రాజు కుటుంబ సభ్యులను బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పరామర్శించారు. వరంగల్ నగరంలోని గాయత్రీ కాలనీ, హంటర్ రోడ్డులో బుధవారం నిర్వహించిన రాజు దశదిన కర్మకు ఆమె హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆవునూరి రమేష్, శ్రీకాంత్, వినోద్‌కుమార్‌లను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు బైరి నాగరాజు, 29వ డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి రఘుతో పాటు వివిధ పార్టీల నాయకులు, మాజీ కార్పొరేటర్లు, రియలెస్టేట్ వ్యాపారులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాపక్షం/మంగపేట: మంగపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన స్టేషన్ ఎస్ఐ బి. మధుకర్ ని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అధ్యర్యంలో పార్టీ మండల జిల్లా నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మంగపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బి మధుకర్‌కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం లోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యాసయ్య, మాజీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి కర్రి నాగేంద్రబాబు, పాయం అనిత, సొసైటీ చైర్మన్ తోట రమేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, కొంకతి సాంబశివరావు, సిద్ధంశెట్టి వైకుంఠం కొడం బాలకృష్ణ, మాసిరెడ్డి, వెంకటరెడ్డి, దామెర సారయ్య, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మండవ రామకృష్ణ, ఎండి పాషా పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో గంటగూడెంలో త్రాగునీటి కష్టాలు

ప్రజాపోం/కాటారం: అధికారుల నిర్లక్ష్యం, సంబంధిత పాలకవర్గం స్పందన లోపంతో కాటారం గ్రామపంచాయితీ పరిధిలోని గంటగూడెంలో ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో బోరుకు సంబందించిన వన్‌వే పైపులు విరిగిపోవడంతో త్రాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు అవవస్థలు పడుతున్నారు. కనీస అవసరమైన త్రాగునీటి సమస్య ఏర్పడినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడం పై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయితీ పాలకవర్గం, సంబంధిత అధికారులపై ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. బోరు పైపులు దెబ్బతిన్న విషయం అధికారులకు తెలిసినా సమస్య పరిశ్కారానికి చర్యలుచేపట్టకపోవడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని గంటగుడం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పాలకవర్గం సమస్య పరిశ్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృషికి తీసుకెళ్లి పరిశ్కారం కోరుతామని గ్రామస్థులు స్పష్టం చేసారు.

అనుమతి లేకుండా ఓపెన్ బాంబ్‌ల బ్లాస్టింగ్

అడ్డుకున్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి



ప్రజాపక్షం/మహబూబాబాద్: 36వ వార్డు కృష్ణ కాలనీ లో చుట్టూ ఇళ్ల మధ్యన పరుపు గుట్టలను ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా అనుమతి లేకుండా ఓపెన్ బాంబ్ ల బ్లాస్టింగ్ పేల్లుళ్ల పనులు చేపట్టడంతో రిటైర్డ్ టీచర్ వెంకట రాజం ఇంట్లో పడ్డ పదునైన రాళ్లు పడి భయ భ్రాంతులకు గురయ్యారు. పరిసర స్థానిక ఇంటి యజమానులతో కలిసి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ కుమార్ అడ్డుకోవడంతో ఇంటి యజమాని బాంబ్ బ్లాస్టింగ్ పనులు నిలిపివేశారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కృష్ణ కాలనీలో పరుపు గుట్టలను పగలగొట్టేందుకు బాంబులతో ఓపెన్ బ్లాస్టింగ్ చేస్తుంటే సమీపాన ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటరాజ్యం ఇంట్లో పదునైన బండరాళ్లు పడ్డాయి. ఇండ్ల కు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలకు ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉందని ఇంటి యజమానులు రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటరాజ్యం, భూక్య ప్రవీణ్, బోట్ల యాకన్న, నబి, స్థానికులు వెతుకు కుమార్, భూక్య పరమేశ్వర్, ప్రకాష్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ తదితరులతో కలిసి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లి సంబంధిత స్థల యజమానులతో మాట్లాడారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం ఎలాంటి అనుమతులు పొందకుండానే నూతన పద్ధతుల్లో పరికరాలతో రాక్ కటింగ్ మిషన్లతో ఎలాంటి నష్టం లేకుండా చేసి అవకాశం ఉన్నప్పటికీ చుట్టూ ఉన్న ఇళ్ల మధ్య ఓపెన్ బాంబ్ బ్లాస్టింగ్ చేసే సంబంధిత బ్లాస్టింగ్ కాంట్రాక్టర్ ఇష్టా రీతిలో వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంటి యజమానులు ప్రవీణ్, యాకన్న, పరమేశ్వర్, పాషా, పెరుగు కుమార్ పాల్గొన్నారు.

కామ్రేడ్ విక్రమ్ సేవలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/గూడూరు: మమబూబాబాద్ జిల్లా గూడూరు మండలం జగన్నాయకులగూడెం గ్రామానికి చెందిన కామ్రేడ్ పెనుక వెంకన్న (విక్రమ్) ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన సేవలు పోరాటాలు చిరస్మరణీయమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా డివిజన్ నాయకులు ఆలకుంట్ల సాయిలు జోగ రణదీర్ అన్నారు. మంగళవారం జగన్నాయకులగూడెం గ్రామంలో కామ్రేడ్ విక్రమ్ స్మారక స్తూపంపై జెండాను ఆయన కుమారుడు పెనుక భారత్ ఆవిష్కరించారు. అనంతరం విక్రమ్ జీవిత సహచరి లక్ష్మక్క స్తూపం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. కామ్రేడ్ జనార్దన్ అధ్యక్షతన జరిగిన స్మారక సభలో నాయకులు మాట్లాడారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ధళ కమాండర్ ఆదివాసీ గిరిజన ప్రజల హక్కుల కోసం పనిచేసిన విక్రమ్ 2022 డిసెంబర్ 15న వరి పోలంలో పాము కాటుకు గురై మృతి చెందారని గుర్తు చేశారు. రైతులు వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కుల సాధన కోసం కృషి చేశారని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన విక్రమ్ జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల కోసం చేసిన పోరాట స్ఫూర్తి ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తో పాటు పందిరి జగత్‌రెడ్డి జనార్దన్ నారాచణ నరేష్ లక్ష్మణ్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్

ప్రజాపక్షం/మరిపెడ: మహబూబాబాద్ జిల్లాను కరువు జిల్లా గా ప్రకటించాలనీ,పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో రైతులు,కార్మికులు,కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్ పిలుపునిచ్చారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని గెస్ట్ హౌజ్‌లో అయన మాట్లడుతూ..జిల్లాలో నెలకోన్న వర్ష భావ పరిస్థితుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, సాగు చేసిన పంటలు ఎండిపోవటంతో అన్నదాతలు ఆందళోన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి మహబూబాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలనీ, రైతులకు పంట నష్టపరిహారం, రుణ ఉపాశమనం కలిగించాలనీ కోరారు.అలాగే నవంబర్ 5,6,7 తేదిలలో సిపిఐ బృందం కరువు ప్రభావిత ప్రాంతలలో పర్యటించి పంట నష్టలను,రైతు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించనున్నట్లు తెలిపారు.మరిపెడ మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు,కర్షకులు ఐక్యంగా తరలివచ్చి నవంబర్ 10న తలపెట్టిన కలెక్టరెట్ ముట్టడి విజయవంతం చేయాలనీ అయన విజ్ఞప్తి చేశారు.

గోశాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలి



ప్రజాపక్షం/తొర్రూరు: శ్రీగోపాల గోవర్ధన గో సంరక్షణ శాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని గౌరవ అధ్యక్షులు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలో ఉన్న ఏకైక గోశాల శ్రీగోపాల గోవర్ధన గో సంరక్షణ శాల 2026–2028 పదవీ కాలానికి నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా తమ్మెర లక్ష్మినర్సింహారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా చలువాది ఉపేందర్‌రావు, కోశాధికారిగా తాటికొండ విజయబాబు, మీడియా ఇన్‌చార్జ్‌గా ఇమ్మడి రాంబాబులు ఎన్నికైనట్లు డాక్టర్ కొత్త యాదగిరిరెడ్డి, అనుమాండ్ల మోహన్‌రెడ్డి, వంగపెల్లి రాజలింగం, ప్రొద్దుటూరి గౌరీశంకర్, చలువాది సత్యనారాయణ, పెరుమాండ్ల చక్రపాణిలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18ఏళ్ల క్రితం తొర్రూరు పట్టణంలో ఏర్పాటు చేసిన గోశాలను దాతలు, సభ్యులు, గోభక్తులు, గోసేవకుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నామని, గోవులకు అవసరమైన దానా, నీడను కల్పించడానికి షెడ్‌ను ఏర్పాటు చేసుకొని గో సంరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ బాధ్యులు ప్రతాపని వెంకటేశ్వర్లు, చీదర వీరన్న, చకిలేల మణిరాజ్, మచ్చ సురేశ్, వజినపల్లి రమేశ్, నాళ్ల కృష్ణమూర్తి, బోనగిరి శంకర్, మాశెట్టి రమేశ్, స్థలదాత జబ్బర్‌సింగ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుపై మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/తొర్రూరు: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో పలువురు పట్టభద్రుల ఇండ్లకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెళ్లి వారి వివరాలను స్వయంగా సేకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పట్టభద్రులంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు బొమ్మేర భాషా, గట్టు నవీన్, కోటగిరి కృష్ణమూర్తి, శ్రీను, గంధం అశోక్, వడ్లకొండ మమత తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా చర్యలు చేపట్టాలి

ఎంపిడిఒ కృపాకర్

ప్రజాపక్షం/వాజేడు: గుమ్మిడిదొడ్డి గ్రామపంచాయతీల్లో వివి జి రామ్ జి పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు. నాగారం గ్రామపంచాయతీలో ఎంపిడిఒ కృపాకర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బోధబోయిన స్వరూప, గుమ్మిడిదొడ్డిలో సర్పంచ్ బోదబోయిన భరత్ కుమార్ పనులకు శ్రీకారం చుట్టారు. వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు దోహదపడతాయని ఎంపిడిఒ పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో ఎపిఒ సత్యేంద్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ప్రజాపక్షం/గూడూరు: గూడూరు మండలంలోని పడమటి తండా గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందింది గ్రామానికి చెందిన భూక్య వీరన్న తండ్రి మంక్తికి చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఈఘటనతో బాధిత కటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. ఆవు మృతితో కటుంబానికి ఆర్థికంగా నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు. పశువుపై ఆధారపడిన కటుంబానికి జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించాలని గ్రామ సర్పంచ్ తెజవత్ భాస్కర్‌తో పాటు గ్రామస్తులు కోరారు.

దోమల నివారణకు ఇంటింటా మందు పిచికారీ

పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన

ప్రజాపక్షం/వాజేడు: మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పరిధిలోగల జంగాలపల్లిలో గ్రామ సర్పంచ్ బోదిబోయిన స్వరూప ఆధ్వర్యంలో, వైద్యాధికారి యోషిత పర్యవేక్షణలో ఇంటింటా దోమల నివారణకు మందు పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యోషిత మాట్లాడుతూ గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు ఉండే ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బోదిబోయిన స్వరూప తన సిబ్బందితో కలిసి గ్రామంలో చాటింపు కార్యక్రమం నిర్వహించి ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. రేపు బాలికల వసతి గృహంలో దోమల మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి యోషిత, ఆరోగ్య విస్తరణ అధికారి కోటిరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకుడు వెంకటరమణ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, శాంతకుమారి, దేవి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాపక్షం/రాయపరి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక ధృడత్వం లభిస్తుందని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హరే రామ కృష్ణ మూమెంట్ చారిట బుల్ ట్రస్టు వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచిత బ్రేక్ ఫాస్ట్(అల్పాహారం) పథకాన్ని మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తితో కలిసి బుధవారం ప్రారంభించి విద్యార్థులకు వడ్డించారు. హరే రామ కృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న ఈ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, హరే రామకృష్ణ మూమెంట్ మెమోరియల్ ట్రస్టు మేనేజర్ కృష్ణ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వీరభద్ర శర్మ, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, ప్రవీణ్ రెడ్డి, రోజా రాణి, రాధ, సురేందర్, పిడి శ్రీనివాస్, నరసింహులు, సంధ్య, దేవేందర్, స్వప్న, విక్రమ్, సిఆర్పి సంధ్య, జూనియర్ అసిస్టెంట్ వీరస్వామి, ఆఫీస్ సబార్డినేట్స్ శోభ, అరుణ, స్కావెంజర్లు విజయ, ఐలమ్మ, పాల్గొన్నారు.

బిసి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాన్నం భిక్షపతి

ప్రజాపక్షం/టేకుమట: బిసి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన పాన్నం భిక్షపతి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర బిసి ఉద్యమ వేదిక వ్యవస్థాపకులు దేశగాని సాంబశివ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు బిసిల ఐక్యత కసం ఉద్యమ వేదిక ద్వారా నిరంతరం పనిచేస్తానని తెలిపారు. బిసిల హక్కుల సాధన సామాజిక న్యాయ రాజకీయ ప్రతినిత్యం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

చిల్లర వివాదం..ఓ నిండు ప్రాణం బలి!

ప్రజాపక్షం/నెక్కొండ: చిల్లర కోసం మొదలైన చిన్నపాటి వివాదం చివరకు ఓ మహిళా కండక్టర్ ప్రాణాలను బలిగొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వద్ద చిల్లర ఇవ్వలేదన్న కారణంతో ప్రయాణికురాలు మౌనిక ఆవేశానికి లోనై మహిళ కండక్టర్ ప్రవిళికను బస్సు నుండి కిందకు నెట్టి వేయగా, బస్సు వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. చిల్లర సమస్యను కాసేపు ఓపికతో పరిష్కరించుకోవాల్సింది పోయి, క్షణికావేశానికి లోనుకావడం ఒక కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. కండక్టర్ ఆదిభట్ల వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పలు వర్గాల ప్రజలు విచారణ వ్యక్తం చేశారు. ఎప్పుడైనా ఎక్కడైనా ఆవేశం అనర్థానికి దారి తీస్తుంది అనడానికి ఒక నిదర్శనం అంటూ వారు అన్నారు.

నరకాసుర వధ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి: మరుపల్లి రవి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట కోట ప్రాంగణంలో ఈ నెల 6న నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్లి రవి తెలిపారు. బుధవారం శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన యథార్థ సంఘటనలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా 58 అడుగుల ఎత్తైన నరకాసురుడి ప్రతిమను భారీ బాణసంచాతో దహనం చేయనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను తిలకించేందుకు నగర ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతమ్, అవునూరి రామ్మూర్తి, వనం కుమార్, శెట్టి మోహన్, తవుటం నరసింహ, కాటం సతీష్, ద్రౌపతి సురేష్, కుండే రాజు, మరుపల్లి శివ, మంద పవన్, పొలం రంజిత్, కుండే సదానందం, గౌడ కోటేశ్వర్, బలభద్ర శివకృష్ణ, గూడూరు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ దృష్టి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంఎల్సీ కొండా మురళీధర్‌రావు నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పెద్దయెత్తున చేపట్టాలని నిర్ణయించారు. ఓసిటి క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ తూర్పు నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఎన్నికల ఇన్‌చార్జి గుడిపాక నరసయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ మాట్లాడారు. అర్హులైన పట్టభద్రులందరినీ గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కత్తెరశాల వేణుగోపాల్, నాగపురి కల్పన, సంజయ్‌బాబు, మహమ్మద్ పుర్ఖాన్, వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్‌కుమార్, బాల్నే సురేష్, కావేటి కవిత, బస్వరాజ్‌కుమార్, పల్లం రవి, భోగి సువర్ణ, బైరబోయిన దామోదర్ యాదవ్, పోశాల పద్మ, స్వామి, కేడల పద్మ, ఎలగం సత్యనారాయణ, మేడిది రజిత, మధు, శామంతుల ఉషశ్రీ, శ్రీనివాస్‌తో పాటు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నరేష్



ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట మున్సిపల్ నూతన కమిషనరల్‌గా కంచర్ల నరేష్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా కమిషనర్ కంచర్ల నరేష్ రెడ్డికి శాలువా కప్పి , పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ నూతన కమిషనర్ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనలో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి



ప్రజాపక్షం/రాయపరి:మండల కేంద్రంలోని రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేత బచావో అభియాన్‌లో భాగంగా రైతులకు పంట సాగుపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు యాసంగిలో వరి, మొక్కజొన్న వంటి అధిక నీటిని వినియోగించే పంటలకు ఆరుతడి పప్పు దినుసులు, చిరు ధాన్యాలు సాగు చేయాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని, పంట మార్పిడి, మల్చింగ్, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు స్థిరమైన నికర ఆదాయం అందించడమే ఈ అభియాన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, ఎల్లట్టిసిటీ ఎఈలు వెంకటేశ్వర్లు, ముజాఫర్, పశువైద్యాధికారి గణేష్, వ్యవసాయ విస్తరణ అధికారి గీత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతికి హాజరై నివాళులు అర్పించిన రాము



ప్రజాపక్షం/నెక్కొండ: నల్లబెల్లి పట్టణంలో నిర్వహించిన నర్సంపేట మాజీ ఎంఎల్‌పి పెద్ది సుదర్శన్‌రెడ్డి సోదరుడు పెద్ది సమ్మిరెడ్డి భార్య పెద్ది విమలరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి నెక్కొండ మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా విమలరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాసరెడ్డి, పెద్ది మహిపాల్ రెడ్డి, పెద్ది గణేష్‌రెడ్డి, పెద్ది కిరణ్‌రెడ్డి, పెద్ది కృష్ణారెడ్డి, షాడ యాదవరెడ్డి, న్యాయవాదులు బొడ్డుపెల్లి అజయ్, జంపాల కేదారి, మహమ్మద్ వలి, బత్తుల శ్రీనివాస్, డోలీ రవి, మారం భగత్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఆంధ్ర విద్యార్థిని(ఏవివి) కళాశాలలో 2004....2006 ఎంపిసి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రిన్సిపాల్ భుజేందర్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏవివి విద్యాసంస్థల కార్యదర్శి చెందా విజయ్‌కుమార్, జీవితకాల సభ్యుడు చెందా శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల నాటి కళాశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాత స్నేహాలను గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యార్థి దశలోని అనుభవాలను పంచుకుంటూ స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంతో పాటు పూర్వ విద్యార్థులు సుబ్రహ్మణ్యం రమేష్, రఘు, రాము, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/ నర్సంపేట : మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కాటం భాస్కర్‌కు నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ గారు మాట్లాడుతూ కాటం భాస్కర్ కమిషనర్‌గా ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. ప్రజలకు అందించిన సేవలు, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమన్నారు. అనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, మాదాసి రవి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో ఆరవ తరగతి, తొమ్మిదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/నెక్కొండ: దేశవ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూల్స్, నూతన సైనిక్ స్కూల్‌లో 2027...28 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి, తొమ్మిదవ తరగతి ప్రవేశాల కోసం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ దరఖాస్తులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆహ్వానించింది. నవంబర్ 3 నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. డిసెంబర్ 2వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆలస్య రుసుము రూ.500తో డిసెంబర్ 3 నుండి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిది

ప్రజాపక్షం/రాయపరి: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ అన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు చెత్త సేకరణ, దాని విభజనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు నాలుగు రకాల చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన, ప్రమాదకరమైన చెత్త సానిటరీ వ్యర్థాలు వేర్వేరుగా ఎలా వేరు చేయాలో వివరించారు. చెత్తను వేరు చేసి అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సొంతం చేసుకోవచ్చని అన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి ఆస్మా, వార్డు సభ్యులు నేలవెల్లి సుబ్బారావు, కారోబార్ కందికట్ల సురేష్, తాటికాయల బాబు, తాటికాయల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటల సాగుకే ప్రాధాన్యమివ్వాలి



ప్రజాపక్షం/కొల్చారం: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలైన జొన్న, మొక్క జొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు. బుధవారం కొల్చారం మండలం పైతర గ్రామంలో నిర్వహించిన 'కేత్ బచావ్ అభియాన్' కార్యక్రమంలో రైతులకు భూసుపోషణ, భూసంరక్షణపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పచ్చిరొట్ట పంటలు, జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మట్టి నమూనా పరీక్షల ఆధారంగా సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త రవి, ఉపసర్పంచ్ ఆరట్ల సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి అమృత్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసీల్దార్



ప్రజాపక్షం / నిజాంపేట : నిజాంపేట మండలంలోని చల్మెడ, వెంకటాపూర్, జడ్చర్ల తండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్, ఐకేపీ సీసీ అమృత ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ఆరబెట్టి ప్రభుత్వ నిర్దేశిత తేమ శాతం ప్రకారం విక్రయించాలని సూచించారు. దళారులను నమ్మకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యదర్శులు, సీఏలు, రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా మెసేజ్‌లపై ఆందోళన చెందవద్దు

మండల వ్యవసాయ అధికారి నెలవంక

ప్రజాపక్షం/ అల్లాదుర్గం: రైతులందరికీ రైతు భరోసా పథకం నిధులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు మొబైల్ ఫోన్లకు సందేశాలు రావడం జరిగింది. అయితే, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, తొందరపడి బ్యాంకుల చుట్టూ తిరగవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి నెలవంక తెలిపారు. ఆమె మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల ఈ విధమైన సందేశాలు వచ్చినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు అన్నారు. దీనికి సంబంధించి ఏదైనా అధికారిక సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ తరపున రైతులకు తెలియజేస్తామన్నారు. కావున రైతులందరూ సంయమనం పాటించాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

ఎంగేజ్‌మెంట్ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట మండలం ఉత్తులూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బంచ దుర్గయ్య కుమార్తె నిశ్చితార్థ వేడుకలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట: మైనర్ చేతుల్లో బైక్‌లు, సెల్‌ఫోన్లు, మత్తు పదార్థాలు ఉండడం సమాజానికి పెను ముప్పు అని మద్దూరు ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాల పట్ల ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్ఐ మాట్లాడుతూ, రోజురోజుకు సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు అమలవుతాయని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియో వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి సారించాలని, నేరాలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కొల్చారంలో ఆల్ ఇండియా బంజారా మేళా



ప్రజాపక్షం/కొల్చారం: మెదక్ జిల్లా కొల్చారం మండలం వసురాం తండా ఆతిథ్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో ఆల్ ఇండియా బంజారా మేళా నిర్వహించనున్నట్లు తండా సర్పంచ్ వినోద్ నాయక్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించేలా ఈ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కూడా బంజారా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని, సుమారు నాలుగు లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. బంజారా ఐక్యత, సంస్కృతి పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మేళాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బంజారా నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నేత జేరిపోతుల జనార్ధన్ డిమాండ్



ప్రజాపక్షం/గజ్వేల్ : సిద్దిపేట జిల్లా వర్గల్ బీసీ బాలుర ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థి రాం చరణ్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతికరం. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, వర్గల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడి పాత్రపై విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. విద్యార్థిపై ఉపాధ్యాయుడు ఏవైనా ఒత్తిళ్లు, వేధింపులకు పాల్పడ్డారా? అనే విషయాన్ని నిగ్గు తేల్చాలనీ, హాస్టల్ వార్డెన్ విద్యార్థి సమస్యలను గుర్తించడంలో, పరిష్కరించడంలో, నిర్లక్ష్యం వహించారా? అనేది విచారించాలని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది, హాస్టల్ వార్డెన్ పాత్రపై విచారణ జరిపి సస్పెండ్ చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణను ప్రభావితం చేసే అవకాశం లేకుండా సంబంధిత సిబ్బందిని విధుల నుంచి తప్పించాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసి, ఘటనకు సంబంధించిన వాస్తవాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని కోరుతూ రాం చరణ్ మృతికి న్యాయం జరిగే వరకు విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని జేరిపోతుల జనార్ధన్ వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలకు కష్టాలు



ప్రజాపక్షం/రామాయంపేట: రైతుల సమస్యలే తమ ప్రభుత్వ లక్ష్యమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో మాత్రం అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలేదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరిదాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కొనుగోళ్లు ప్రారంబించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కుప్పలు పేరుకుపోతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. అకాల వర్షాలు కురిస్తే దాన్యం తడిసిపోయి తీవ్రంగా నష్టపోతామనే ఆందోళనతో రైతులు నిత్యం కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాన్యం కొనుగోళ్లకు అవసరమైన సహాయం కేంద్రం నుండి అందుతున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తన బాద్యతలను సక్రమంగా నిర్వర్తించకుండాపోవడం వల్లే రైతులకు ఈదుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు, రైతు భరోసా అమలు ఏమైందని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ స్పందించి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోళ్లను ప్రారంబించాలని, అవసరమైన గన్నీబ్యాగులు, హమాలీలను ఏర్పాటు చేయడంతో పాటు రైస్ మిల్లులకు కేటాయించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించక పోతే బీజేపీ అధ్వర్యంలో ఆందోళనలు చేపడతుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచు బక్కయ్యగారి యాదగిరి, అనిల్, శ్రీనివాస్, వెల్ముల నర్సింలు, కుమ్మరి సామయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో పలు తీర్మానాలు



ప్రజాపక్షం/చేర్యాల: చేర్యాల పట్టణ మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ ముత్యాల అరుణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాని కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం చేసినట్లు చైర్‌పర్సన్ ముత్యాల అరుణ తెలిపారు. అలాగే జెఎసి డ్రైవర్ నాయామకం, జిరాక్స్ ఖర్చుల చెల్లింపు, శానిటేషన్ సామగ్రి కొనుగోలు, పైప్‌లైన్ లీకేజీల నివారణ, డంపింగ్ యార్డు శుభ్రత, డిటిసిపి అనుమతులపై పలు తీర్మానాలు ఆమోదించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన యువకులు



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రాణ అపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలను రక్షించిన వారు అవుతామని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీలం శ్యామ్ జి అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ లో విహెచ్‌పి బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కొఠారి బ్రదర్స్ కరసేవకులు ప్రాణాలు అర్పించారు. వారి ఆశయ సాధన కోసం హుతాత్మదివాస్ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వి.హెచ్.పి ఉపాధ్యక్షులు ప్రతాప్, విద్యార్థి ప్రముఖ కృష్ణ, నాయకులు కర్రెల వెంకటేశం, గోరక్ష ప్రముఖు అనే దుర్గాప్రసాద్, కుమార్, మచ్చేందర్, శివలింగం, నవీన్, కుమార్, సతీష్, సాయి, జిన్నగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి పై వ్యవసాయ క్షేత్రస్థాయి విద్యార్థుల అధ్యయనం



ప్రజాపక్షం/నర్సాపూర్ : నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్. గ్రామ అభివృద్ధి పై మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ఆఫ్ అగ్రికల్చర్స సైన్సెస్ కు చెందిన విద్యార్థులు వ్యవసాయ అగ్రికల్చర్ వర్క్ ఎగ్జిక్యూషన్. ప్రోగ్రాం లో భాగంగా అహ్మద్, నగర్ గ్రామంలో లోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుకర్ రెడ్డి తో సమావేశమై గ్రామంలో జరుగుతున్నటువంటి గ్రామ పరిపాలన అభివృద్ధి కార్యక్రమాలు వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు గ్రామంలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై వివరాలు తీసుకున్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలోని వాస్తవ పరిస్థితులను ప్రత్యేకంగా తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు రైతుల సమస్యలను తెలుసుకోవడం గ్రామీణ అభివృద్ధిలో రైతుల విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుణనందన రితిక రూపిణి, నందిని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం

ప్రజాపక్షం / నిజాంపేట : ప్రభుత్వ పాఠశాలలో చదువున్న విద్యార్థులకు పోషక లోపంతొ ఉండొద్దని ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలకు అల్పాహారాన్ని ప్రారంభించిందని సర్పంచ్లు భాను ప్రకాష్ రెడ్డి, నాతి అంజమ్మ, బొమ్మన మల్లేశం, అన్నారు. మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీలకు సంబంధించి అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలు ప్రీ ప్రైమరీ నుండి హై స్కూల్ వరకు చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లో లభిస్తుందని సూచించారు. మండల విద్యాధికారి సంగాని యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రధానోపాధ్యాయులు సమాచారం ఇవ్వగా అన్ని పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలన

ప్రజాపక్షం/కొండపాక : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణ పారిశుధ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఐఏఎస్ బుధవారం సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామ శివారులోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లోని ఫిల్టర్ హౌస్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్ల సామర్థం కలిగిన క్లియర్ వాటర్ రిజర్వాయర్‌ను పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా వివిధ



గ్రామాలకు జరుగుతున్న తాగునీటి సరఫరా, నీటి నిల్వ సామర్థం, పంపింగ్ వ్యవస్థ, పైపులైన్ల పనితీరు, గ్రిడ్ నిర్వహణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతిరోజూ సరిపడా, నాణ్యమైన శుద్ధమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అంతకుముందు కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలోని మల్లన్నసాగర్ తిప్పారం రా వాటర్ పంప్ హౌస్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, సీఈ రామచంద్ర, ఎస్ఈలు వెంకట్ రెడ్డి, రాజయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాఘవాపూర్ విద్యార్థినీ మృతి ఘటనలో ..

ప్రజాపక్షం/ సిద్దిపేట : గత అక్టోబర్ 29 న సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని దేవులగల్ల లాస్య (15) అనారోగ్యంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. విద్యార్థిని లాస్య కు సకాలంలో వైద్య సహాయం అందించడంలో స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు వచ్చిన ఆరోపణల వచ్చాయి. విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టిన విషయం విదితమే. ఈ విషయంపై విచారణ జరిపిన జిల్లా విద్యాశాఖ పలు చర్యలు చేపట్టింది. బుధవారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హేమలత, ఏఎన్ఎం కవిత తో పాటు, ఇద్దరు టీచర్లు స్వప్న, మంజుల ల కాంట్రాక్టు సేవలను రద్దు చేస్తూ డిఇఓ రమేశ్ ఉత్తర్వులు జారీ చేశారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు కృషి..

ప్రజాపక్షం/బెజ్జంకి : అర్హులైన ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధిదారుడు తప్పెట మమత మల్లేశంకు మంజూరైన నూతన ఇంటి నిర్మాణానికి కుటుంబ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.9లక్షల 82వేల 310లు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయ హుండీని బుధవారం లెక్కించారు. భక్తులు కానుకల రూపంగా చెల్లించిన హుండీ ఆదాయం రూ.9లక్షల 82 వేల 310 సమకూరింది. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ,ఈఒ అధ్వర్యంలో లెక్కించిన హుండి సోమ్మును అమ్మ వారి బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.



భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యం

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: నీటి ప్రాధాన్యతను గుర్తించి, నీటిని పొదుపుగా వాడుకోవాలని, భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలని సిద్దిపేట మున్సిపల్ మీషనర్ మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా షాలో అక్విఫెర్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం ద్వారా సిద్దిపేట పట్టణంలో భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ కోసం చేపట్టినటువంటి పనులను బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జి సునీతతో కలిసి ప్రాజెక్ట్ పనులను మున్సిపల్ కమీషనర్ మల్లి కార్జున్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలను పెంచడంతో పాటు వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. వాతావరణ మార్పులు (ఎల్‌నినో)నేపథ్యంలో నీటి ప్రాధాన్యతను



గుర్తించి ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అయోధ్య రెడ్డి, మున్సిపల్ డిఇ ప్రేరణ పాండ,ఎఇ పృథ్వి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అన్వేష్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/బెజ్జంకి : రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఏఎమ్‌సి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా ఛైర్ పర్సన్‌గా మాతంగి శిరీష అనిల్, వైస్ చైర్మెన్‌గా పర్స సంతోష్ కుమార్‌తో పాటు డైరెక్టర్లుగా జిల్లా రాజేశ్వరి, దేశరాజు అనిల్, నందికొండ తిరుపతి రెడ్డి, మైసంపల్లి తిరుపతి, ఇస్కిల్ల ఐలయ్య, జీల లింగం, రెడ్డి రామకృష్ణా రెడ్డి, మహ్మద్ సాదిక్, కుంట హరికృష్ణ, ఎలకంటి శ్రీనివాస్ రెడ్డి, బోయినిపల్లి కృష్ణారావు, గుండా వెంకట్ రెడ్డిలు ప్రామాణ స్వీకారం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు అందించిన ప్రాధాన్యతను గుర్తు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే స్ఫూర్తితో రైతులకు మెరుగైన సూచనలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మెన్ ఒగ్గు దామోదర్, ఏఎమ్‌సి మాజీ చైర్మెన్ పులి కృష్ణ, మాజీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు శ్రీకాంత్, రత్నాకర్ రెడ్డి, పోచయ్య, సంతోష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీని సందర్శించిన మల్లారెడ్డి బిఎస్‌సి బ్యాచ్

ప్రజాపక్షం/శివ్వంపేట: మండలంలోని పిల్లుట్ల గ్రామంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ బిఎస్‌సి చివరి సంవత్సరం పిల్లుట్ల బ్యాచ్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ పని అనుభవం రావే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. రైతులు ఎదురుకుంటున్న సమస్యలు, గ్రామ జనాభా గ్రామంలో ఉన్న వివిధ రకాల సదుపాయాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలోని అంగనన్‌వాడీ కేంద్రాఇన్న సందర్శించి చిన్నారులకు ఏ వయస్సులో ఎలాంటి పౌష్టికాహారాన్ని ఏయే సమయంలో అందిస్తున్నారో అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నా



మన్నారు. గర్భిణీలు, బాలింత తల్లులకు ఎలాంటి ఆహార పదార్థాలను అందిస్తున్నారనే వివరాలను తెలుసుకోవడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లుట్ల గ్రామ బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ కాలేజీలో పుస్తకాలలో చదువుతున్న విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడానికి రావే కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రావే కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం అగ్రికల్చరల్ బిఎస్‌సి విద్యార్థులు శ్రీజ, పద్మావతి, కిరణ్మయి, రాధిక, కీర్తిమయి, రోషిణి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో మహిళలు ముందుండాలి: సుధాకర్ రెడ్డి

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ నూతనంగా ఏర్పటు చేసిన లయన్స్‌క్లబ్ జనగామ సౌభాగ్య ప్రారంభోత్సవాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ సరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నాయకత్వం, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. మహిళలకు ప్రాధాన్యత నిస్తూ నాయకత్వ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ డా. డి లవకుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్లబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన సభ్యులతో ప్రతిజ్ఞ చేయించి క్లబ్ చార్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. క్లబ్ చార్టర్ అధ్యక్షురాలిగా ఎస్ జయలత, ప్రేమలత, ఉపాధ్యక్షులుగా రాణి, యాదలక్ష్మి , కార్యదర్శిగా ఎస్ భారతమ్మ, సంయుక్త కార్యదర్శిగా శ్రీలత, కోశాధికారిగా పజ్జూరి శారద బాధ్యతలు స్వీకరించారు. ఇతర కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాద్యులు, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ రమణారెడ్డి, బాధ్యులు భిక్షపతి, శారద, వెంకట్ రెడ్డి, సుభాష్, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, వీరభద్ర రావు, వెంకట్‌రెడ్డి, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం డిప్యూటీ తహసీల్దారుగా సాయికిరణ్ రెడ్డి

ప్రజాపక్షం/ అల్లాదుర్గం: మెదక్ జిల్లా అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయంలో కొన్ని నెలలుగా డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీ ఉంది ఆస్థానంలో కొత్తగా నియమితులైన సాయి కిరణ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రూప్ టులో ఉద్యోగం పొంది డిప్యూటీ తహసీల్దార్ గానియమితులైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందిస్తానని తెలిపారు.

సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు



ప్రజాపక్షం / నిజాంపేట : ప్రభుత్వ పాఠశాలల్లో సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల ఆరోగ్యం, పోషణకు ప్రాధాన్యమిస్తూ అల్పాహార పథకాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ పథకం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొమ్మాట బాబు, సర్పంచ్ దేవుని మల్లేశం, కాంగ్రెస్ నాయకులు లింగం గౌడ్, నసిరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, కొమ్మాట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హరీష్ వర్ధన్‌ను సన్మానించిన ఆవుల రాజిరెడ్డి



ప్రజాపక్షం/నర్సాపూర్ : తెలంగాణ రాష్ట్ర నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ యూఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన హరీష్ వర్ధన్ ముదిరాజ్‌ను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ వర్ధన్‌కు శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. విద్యార్థి రాజకీయాల్లో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తూ వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పదవిని అందుకోవడం అభినందనీయమని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, యువత హక్కుల సాధనకు కృషి చేస్తూ ఎన్‌యూఎస్ఐ బలోపేతానికి మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హరీష్ వర్ధన్ మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడంలో ప్రోత్సాహం, సహకారం అందించిన ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల, యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

రైతులకు రైతు భరోసా మెసేజ్లు బ్యాంకు ఖాతాలో జమ కాని నిధులు సాంకేతిక లోపం అంటున్న అధికారులు

ప్రజాపక్షం/రేగోడు: ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు భరోసా డబ్బులు ఎకరా లోపు అకౌంట్లో జమైనట్లు బుధవారం రైతులకు మెసేజ్లు వచ్చాయి. మొబైల్ మెసేజ్లు రావడంతో రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లి పడి కాపులు కాస్తు చూడగా అకౌంట్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు అయోమయానికి గురయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి పేరుతో రైతు భరోసా పథకంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎకరాకు ఇచ్చే మొత్తాన్ని 12 వేలకు పెంచిందని దానికనుగుణంగా బ్యాంకు ఖాతా కు జమ చేయడం జరిగిందని ఈ సహాయం మీ వ్యవసాయం పెట్టుబడికి ఉపయోగపడుతుందంటూ మెసేజ్లు వచ్చాయి. వచ్చిన మెసేజ్లు వాస్తవమే అయినప్పటికీ ప్రభుత్వం రైతు భరోసా నిధులను మంజూరు చేయలేదని సాంకేతిక లోపంతో మెసేజ్లు వచ్చాయని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి తెలిపారు రైతులు ఎలాంటి అపవాలు వద్దని ప్రభుత్వం రైతు భరోసా నిధులు మంజూరు చేయగానే అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

కరువు ప్రభావిత రైతుల పంట రుణాల పునర్వస్థీకరణకు చర్యలు చేపట్టాలి

ప్రజాపక్షం /సంగారెడ్డి ఃజిల్లాలో వ్యవసాయ అనుబంద రంగాలను పునరుద్ధరించి రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు అర్హులైన రైతుల పంట రుణాల పునర్వీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈఓ విజయలక్ష్మి ,లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ కుమార్ బ్యాంకు అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2026 కరువు సహాయక చర్యల్లో బాగంగా ప్రత్యేక డిసీసీ /డీఎల్ఆర్ఎల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరువు ప్రభావిత మండాలల్లో అర్హులైన రైతుల వ్యవసాయ పంట రుణాల పునర్వవస్థీకరణకు చేపట్టాల్సి చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ. సుదీర్‌కుమార్, ఆర్‌బిఐ ఎల్‌డిఓ, బి.ప్రదీప్, చంద్ర నాబార్డ్ ఏ.జీ. ఎం కృష్ణ తేజ, వ్యవసాయ శాఖ అదనపు డిఏ బి. దేవి వివిధ బ్యాంకుల అధికారులు హాజరయ్యారు. కరువు ప్రభావిత మండలాల్లోని అర్హులైన రైతుల పంట రుణాలను నిబందనల ప్రకారం పునర్వివస్థీకరించడం , రుణాల తిరిగి చెల్లింపు గడువును పొడిగించడం, తాత్కాలిక వాయిదా సదుపాయం కల్పించే అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఏఓ విజయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాలు , సంబందిత బ్యాంకుల పాలక మండళ్లు ఆమోదించిన విదానాలకు అనుగుణంగా అర్హులైన రైతులకు సహాయక చర్యలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. పంట రుణాల పునర్వీవస్థీకరణకు అవసరమైన రైతుల వివరాలను సక్రమంగా సేకరించి భద్రపరచి నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ సుదీర్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2026 వరకు రెండు త్రైమాసికాల్లో జిల్లాలోని బ్యాంకులు మొత్తం 1,20,065 ఖాతాల ద్వారా రూ. 2,520.18 కోట్ల పంట రుణాలను రైతులకు పంపిణి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మొత్తం 28 మండలాలను కరువు ప్రబావిత మండలాలుగా గుర్తించినట్లు వివరించారు. పంట రుణాల పునర్వవస్తీకరణ మాత్రమే ఈ ప్రక్రియలో భాగమని దీనిని రుణమాఫి పథకంగా భావించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ వి.ప్రధీప్ చంద్ర, నాబార్డ్ ఏజిఎం కృష్ణ తేజ, వ్యవసాయ శాఖ అదనపు డిఏ బి. శ్రీదేవి వివిధ బ్యాంకుల ప్రతినిధులు సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పంట కుంటల నిర్మాణంతో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలి



ప్రజాపక్షం/లింగాలఘణపురం: పంట కుంటల నిర్మాణంతో వర్షపు నీటిని ఒడిసి కట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం మండలం లోని సిరిపురం గ్రామంలోని బస్వా గాని మహేష్ వ్యవసాయక్షేత్రంలో వారు నిర్మించిన పంట కుంటలను (ఫామ్ ఫండ్) ను వారు సందర్శించి పొలంలో పంట కుంట నిర్మాణం దాని ఉపయోగాలు, వర్షపు నీటి నిలువ కల్పించిన ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నీటి సంరక్షణకు పంట కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు. వర్షపు నీటిని నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపునకు కూడా ఇటువంటి నిర్మాణం పనులు దోహదపడతాయని వారు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితి వర్షపాతం హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకొని రైతులు అందుబాటులో ఉన్న నీటి నీటి వనరులను పొదుపుగా ప్రణాళిక బద్ధంగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయంలో నీటి వృధాను అరికట్టి తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం పొందే పద్ధతులపై దృష్టి చారించాలని వారు పేర్కొన్నారు. ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా నీటి కొరతను అధిగమించేందుకు కృషి చేయాలని వారు సూచించారు. పంట కుంటల ద్వారా వర్షపు నీటిని నిలువ చేసుకొని అవసరమైన సమయంలో వినియోగించుకోవడం వలన పంటలకు నీటి భద్రత కల్పించుకోవచ్చని రైతులు ఇటువంటి నీటి సంరక్షణ నిర్మాణాలకు ప్రాధాన్యతను గురించి సద్వినియోగం చేసుకోవాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, ఏడిఏ వసంత సుగుణ జ్యోతి నళిని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్



ప్రజాపక్షం /సంగారెడ్డిఃసంగారెడ్డి నియోజకవర్గంలో పలు శుభకార్యాలకు హాజరై సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రబాకర్ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మమేకమై నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న వదూవరులను ఆశీర్వదించారు. సదాశివపేట మండలంలోని కంబాల పల్లి గ్రామంలో సీనియర్ పార్టీ కార్యకర్త యాదయ్య, కుమార్తే నిశ్చితార్థ వేడుకకు హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం రేజింతల్ గ్రామములో మాజీ ఎంపిటీసి మన్నె బాస్కర్ కుటుంబంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుదీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొళ్ల అంజనేయులు, పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న కంబాలపల్లి, మాజీ సర్పంచ్ పెద్ద గొళ్ల శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ జానీ మియా , మాజీ ఎంపిటీసీలు, తలారి గాలయ్య, మన్నె భాస్కర్, నాయకులు జంగయ్య వీరయ్య, పద్మారావు, జలీల్ కుమార్, జాంపరిశుబాబు, కుమార్, పోచయ్య, అంబమ్మ ,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అభినందించిన సిపి రశ్మీ పెరుమాళ్

ప్రజాపక్షం/ సిద్దిపేట : ఈ సంవత్సరంలో మొత్తం 16 వివిధ కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారయ్యేలా ప్రతిభ కనబరిచిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములును బుధవారం పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ అభినందించి, ఘనంగా సత్కరించారు. 16 కేసుల్లో 13 కేసులలో నిందితులకు 20 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ విజయవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు విచారణ సమయంలో పక్కా ఆధారాలు సమర్పించి, సమర్థవంతమైన వాదనలు వినిపించి తీవ్ర నేరాలకు పాల్పడిన నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో సాదుల ఆత్మారాములును చూపిన చొరవ, నిబద్ధతను సిపి ప్రత్యేకంగా కొనియాడారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడంలో ప్రాసిక్యూటర్ పాత్ర అత్యంత కీలకమైనదని, ఆత్మారాములు సేవలు పోలీస్ సిబ్బందికి మరియు ప్రాసిక్యూషన్ విభాగానికి ఆదర్శనీయమని సిపి తెలిపారు. ఈ సందర్భంగా సాదుల ఆత్మారాములును శాలువా కప్పి, మెమంటో అందించి సిపి రశ్మీ పెరుమాళ్ ఘనంగా సత్కరించారు.



కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య



ప్రజాపక్షం /కంది ఃసంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించి జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు ,న్యాయ సహాయం ,వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జైలులోని వివిధ విభాగాలను సందర్శించి ఖైదీలతో నేరుగా మాట్లాడారు . ఖైదీలకు అందుతున్న ఆహారం ,వైద్య సదుపాయాలు,పారిశుద్ధ్యం ,తాగునీరు, తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తమకు సంబందించిన న్యాయ పరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని వారి సమస్యలను సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. ఖైదీలలో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు విడుదల అనంతరం సమాజంలో బాధ్యతా యుతమైన పౌరులుగా జీవించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు తడి పంట వేసుకోవాలి వ్యవసాయ అధికారి శ్రీదేవి

ప్రజా పక్షం/రేగోడు: వేసవిలో తక్కువ నీటితో సాగు చేసే నూనె గింజలు పప్పు దినుసులు పంటలను వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి అన్నారు బుధవారం రేగోడు మండలంలోని గజవాడ గ్రామంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం పంట మార్పిడి యజమాని పద్ధతులపై రైతులకు వివరించారు రైతులు వ్యవసాయ భూములలో నీటి నిలువ ఉంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైకోడ్ టిపిసిసి మెంబర్ మున్నూరు కిషన్ ఉపసర్పంచ్ గంగన్న పంచాయతీ కార్యదర్శి రమేష్ ఏఈఓ అంబిక పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఖోఖో, వాలీబాల్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

31 పిఎం శ్రీ పాఠశాలల నుంచి 750 మంది విద్యార్థుల పాల్గొనడం

ప్రజాపక్షం / మెదక్ : మెదక్ పట్టణంలోని వెస్లీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రెండో రోజు జిల్లాస్థాయి పీఎం శ్రీ పాఠశాలల ఖోఖో, వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో 31 పాఠశాలల నుంచి 750 మంది బాలబాలికలు పాల్గొన్నారు. బహుమతి ప్రదానోత్సవానికి జిల్లా విద్యాధికారి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. విజేతల వివరాలు వాలీబాల్ బాలికలు: మొదటి స్థానం కుసంగి, రెండో స్థానం మెదక్ గురుకులం, మూడో స్థానం గోమారం,ఖోఖో బాలికలు: మొదటి స్థానం జక్కపల్లి, రెండో స్థానం కౌడిపల్లి, మూడో స్థానం మెదక్ గురుకులం.వాలీబాల్ బాలురు: మొదటి స్థానం తూప్రాన్ గురుకులం, రెండో స్థానం చికోడ్ లింగాయపల్లి, మూడో స్థానం శివంపేట,ఖోఖో బాలురు: మొదటి స్థానం తూప్రాన్ గురుకులం, రెండో స్థానం కౌడిపల్లి, మూడో స్థానం ముస్తాపూర్,ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, క్రీడా ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి మహిళా సర్పంచ్ శిక్షణలో ఆరేపల్లి సర్పంచ్



ప్రజాపక్షం/పాపన్నపేట : రాష్ట్రస్థాయి మహిళా సర్పంచుల శిక్షణకు పాపన్నపేట మండలం నుండి ఆరేపల్లి సర్పంచ్ రజిత రాజశేఖర్ కు అవకాశం లభించింది. హైదరాబాదులో మూడు రోజులపాటు చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రస్థాయి మహిళా సర్పంచుల శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణకు మెదక్ జిల్లా నుండి ఇద్దరికి మాత్రమే అవకాశం దక్కింది. వీరిలో పాపన్నపేట మండలం నుండి ఆరేపల్లి సర్పంచ్ రజిత రాజశేఖర్ ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో మహిళా సాధికారత, గ్రామపంచాయతీ విధుల నిర్వాణ బాధ్యత, పారిశుధ్యం, జలసిరి, బాల్య వివాహాలు, వరకట్నం వంటి విషయాలపై ఈ సదస్సులో చర్చించడం జరిగిందన్నారు.